www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 26, ఫిబ్రవరి 2025 పేజీలు: 04



## సొరంగంలో చిక్కుకున్న ఆ 8 మంది

# ఏమైనట్టు?

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- సంఘటన స్థలం దగ్గర తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఎప్పటికప్పుడు ఆరా..
- శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ ప్రమాద సంఘటనలు చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడానికి సర్వశక్తులు ఉపయోగిస్తాం మంత్రుల బృందం వెల్లడి
- సహాయ చర్యలలో భాగస్వామ్యమైన శాఖలు, సంస్థలతో సమీక్ష సమావేశం

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)–ఫిబ్రవరి 25:

శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆద్వర్యంలోని మంత్రుల బృందం నేడు ఎస్ఎల్‌బిసి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ కార్యక్రమాలను నేడు స్వయంగా అంచనా వేశారు. అనంతరం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి మిగతా 2లో..



## మార్చి 2న వనపర్తికి

# సీఎం రాక

- 1000 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు అందజేత
- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

వనపర్తి నియోజకవర్గంలో 1000 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు మార్చి 2న సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రానున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన నివాసంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఉమ్మడి జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో కలిసి 1000 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనుల ప్రతిపాదనల నివేదికను అందజేశారు.

## పెబ్బేరు గోదామును తగలబెట్టిన దోషులను

# గుర్తించండి

- డీజీపికి రాచాల ఫిర్యాదు
- గన్నీ బ్యాగులను మాయం చేసేందుకే ఆగ్ని ప్రమాదం డ్రామా?
- ప్రమాదం జరిగి 11 నెలలు కావస్తున్నా నేరస్తులను పట్టుకోని పెబ్బేరు పోలీసులు
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంపై విచారణ వేగవంతం చేసి దోషులను గుర్తించాలని డిజిపి జితేందర్‌కు బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ లక్డికాపూల్‌లోని డీజీపి కార్యాలయంలో ఆయనను కలిసి అగ్నిప్రమాద మిగతా 2లో..





# సొరంగంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మంది ఏమైనట్లు?

(మొదటిపేజీ తరువాయి..)

జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణలు ప్రాజెక్ట్ స్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్నిరాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తోసహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్.ఎల్బీ.సి సంఘటన స్థలంలో 40 నుండి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో 42 మంది సురక్షితంగా బయటికి రాగా, 8 మంది లోపల చిక్కుకున్నారని వివరించారు. బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు. ఎడమకాలువ టన్నెల్ లో 11 కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగివుందని, అయినప్పటికీ 11 .5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని వివరించారు. 13 .50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బీ.ఎం ) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఇక్కడినుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైనదని అన్నారు. సొరంగంలో ఎంత దూరం వరకు బురద, నీరు ఉందనేది జీ.ఎస్.ఐ., ఎం.జీ.ఆర్.ఐ లు అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40 మీటర్లలో నీరు, బురద మట్టి తో ఉందని ఏవిధమైన రాళ్లు, ఇతర ఘన పదార్థాలు ఉన్నట్టు కనిపించడం లేదని స్పష్టం చేశారు. 15 అడుగుల ఎత్తులో, 200 మీటర్ల వరకు ఈ బురద ఉందని అన్నారు. ప్రస్తుతం టన్నెల్ లో 10 వేల ఘనపుటడుగుల (క్యూబిక్ మీటర్లు ) బురద ఉందని ప్రాథమికంగా అంచనా వేశామని, ఈ బురదనీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందని పేర్కొన్నారు. కన్వేయర్ బెల్ట్ కు మరమత్తులు జరుగుతున్నాయని, ఈ కన్వేయర్ బెల్ట్ కు రేపు సాయంత్రం లేదా ఎల్లుండి లోగా మరమత్తులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 800 టన్నుల ఘణపుతడుల బురదను బయటికి తీయ వచ్చని అన్నారు. వీటిని మరింత త్వరిత గతిన వెలికి తీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసీపీ లను తీసుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో గంటకు 3600 నుండి 5000 లీటర్ల ఊట నీరు వస్తుందని తెలిపారు. లోపలినుండి నీటితోపాటు, బురదను కూడా బయటికి తీయడానికి ఒకే పైప్ లైన్ వినియోగించనున్నామని స్పష్టం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్వింద్ కుమార్, ఎస్పిడిసిఎల్ సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీసర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఐజి చౌహాన్, ఎల్టీ టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాకండ్ లో ఇలాంటి దుర్గటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, జేపీ కి చెందిన పంకజ్ గౌర్, నేవీకి చెందిన మరికోస్, ప్రసాద్, ఆర్మీ కల్నల్ వికాస్, కల్నల్ సురేష్, మోర్త్ డైరెక్టర్ అన్షు కల్యు, ఎన్హెచ్ ఐడిసిఎల్ (నేషనల్ హైవే ఇన్ఫ్రా డెవలపర్స్), ఎన్డిఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, అగ్నిమాపక శాఖ రీజినల్ ఫైర్ ఆఫీసర్ సుధాకర్ రావు, హైడ్రాకు చెందిన పాపయ్య, ఎస్ సిసిఎల్ అధికారి సదానందం, ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, నవయుగకు చెందిన జెవి ఎల్ఎన్.కుమార్, ఇతర ఉన్నతాధికారుల బృందం హాజరయ్యారు.

# ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలి

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 25:

ఉపాధ్యాయ సమస్యలపై మండలిలో ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం లో భాగంగా మంగళవారం తొర్రూరు, దంతాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీగా పనిచేసిన సమయంలో సమస్యల పరిష్కారానికి ఏ విధంగా కృషి చేశారో, మండలిలో బలమైన వాణి ఏ విధంగా వినిపించారో ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా పూల రవీందర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేలా మండలిలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. తాను గెలిస్తే ఉపాధ్యాయులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల వాణిని కౌన్సిల్‌లో బలంగా వినిపించగలనని, పోరాడగలనని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరుకి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేశానని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు 6 నెలల మెటర్నిటీ లీవ్ కల్పించడంలో, మహిళా ఉపాధ్యాయులకు 60 రోజుల చైల్డ్ కేర్ సెలవులు ఇప్పించడంలో, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ తీసుకురావడం లో, పదవి విరమణ వయోపరిమితి పెంచడంలో తన పాత్ర ఉందని గుర్తు చేశారు. ఎస్ టీ యూ , బీసీ ఉపాధ్యాయ సంఘాలు, ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్, జాక్టో మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. ఉపాధ్యాయ సేవకుడిగా తనను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాక్టో, ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు
# పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

నేటి పోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, ఫిబ్రవరి 25:

మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో (46) పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సుపర్డెంట్స్ (46) మంది, డిపార్ట్మెంట్ అధికారులు (46) మంది, (11) మంది జిల్లా అధికారులను నియమించడం జరిగిందనీ, జిల్లాలో (4189) మంది బాలురు, (4005) మంది బాలికలు మొత్తం (8194) విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.కృష్ణవేణి, జి.గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురలీధర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, డిపిఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పెబ్బేరు గోదామును తగలబెట్టిన
# దోషులను గుర్తించండి

(మొదటిపేజీ తరువాయి..)

ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ 1న మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.10 కోట్లకు పైగా విలువ చేసే 12.94 లక్షల గన్నీ బ్యాగులు కాలి బూడిదైన ఘటనపై పెబ్బేరు పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ సంఘటన మౌలిక సదుపాయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపిందని, మూడు గోదాములు సైతం నిరుపయోగంగా మారాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందన్నారు.ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, విచారణ ముగింపునకు రాకపోవడం, నెలల తరబడి ఛార్జ్‌షీటు దాఖలు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ముఖ్యమైన ఆర్థిక, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, బాధ్యులపై ఛార్జ్ షీట్ వేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్ని ప్రమాదానికి ముందు గోనె సంచులలో గణనీయమైన భాగాన్ని దుర్వినియోగం చేసి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయని, రికార్డులను ధ్వంసం చేయడానికి, బీమాను మోసపూరితంగా క్లెయిమ్ చేయడానికి అగ్నిప్రమాదం జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. విద్యుత్ కనెక్షన్ లేక పోవడం వల్ల ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని,ఇది ఉద్దేశ పూర్వకంగా అంటు పెట్టినట్లు పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అందుబాటులో సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, దర్యాప్తు ఎటువంటి నిర్దిష్ట అరెస్టులకు దారితీయలేదని, చర్యలో సాధ్యమయ్యే జాప్యం గురించి ఆందోళనలు లేవనెత్తుతున్నాయన్నారు. న్యాయాన్ని నిర్ధారించడానికి సాక్ష్యాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఛార్జిషీటును తక్షణమే దాఖలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లా సరఫరా అధికారి (%ఖూా%) సంఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు సెలవుపై వెళ్లారని, పౌరసరఫరాల సంస్థ వనపర్తి ఇంచార్జి జిల్లా మేనేజర్ కూడా ఆ అధికారేనని, ఈ విషయంపై మరింత లోతుగా విచారణ చేయవలసిందిగా డీజీపీని కోరినట్లు తెలిపారు. అగ్నిప్రమాదానికి ముందు తరువాత ఆర్థిక జరిగిన లావాదేవీలు, బీమా క్లెయిమ్‌లు, స్టాక్ మూవ్‌మెంట్ రికార్డులతో సహా అన్ని అంశాలపై సమగ్రమైన నిష్పక్షపాత దర్యాప్తును జరిపి, గన్నీ బ్యాగ్‌ల దుర్వినియోగం అగ్నిప్రమాదానికి ముందు వాటిని విక్రయించారా అనే దానిపై దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వజాగౌని వెంకటన్న గౌడ్, డాక్టర్ అశోక్,ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, నాయకులు దేవర శివ, చంద్రయ్య, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పూటకో పార్టీ మార్చే మీరా చిన్నన్నను విమర్శించేది

**-హైదరాబాద్ లో తప్పుడు పనులు చేసి ఊరిలో పడ్డారు**

**-గోపాల్పేట మాజీ ఎంపీపీ ప్రభావతి వ్యాఖ్యలను ఖండించిన మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి**




వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పూటకో పార్టీ మార్చే మీరా తమ అధినేత చిన్నారెడ్డిని విమర్శించేదంటూ గోపాల్పేట మాజీ ఎంపీపీ ప్రభావతిపై అదే మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వనపర్తిలోని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజుల క్రితం గోపాల్పేట మండలంలో మార్కెట్ యార్డ్ శంకుస్థాపన వివాదంలో చిన్నారెడ్డి పై మాజీ ఎంపీపీ ప్రభావతి భర్త సత్య శీలా రెడ్డి పరుష పదజాలం వాడడాన్ని తమ అధినేత చిన్నారెడ్డి మరుసటి రోజు విలేకరుల సమావేశంలో ఖండించారని అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రభావతి విలేకరుల సమావేశంలో పరుష పదజాలాన్ని వాడడం ఖండిస్తున్నామన్నారు. చిన్నారెడ్డి నీడన ఎదిగి హైదరాబాదులో తప్పుడు పనులు చేసి తిరిగి ఊరిలో పడ్డావని విమర్శించారు. రేవల్లి మండలంలో ప్రభుత్వ భూముల్లో ఉన్న రాయిని తమ క్రషర్ కు తరలించి దోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వలస వాదులతో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో చిన్నారెడ్డి ఊరువాడ తిరిగి కాంగ్రెస్ కేడర్ను కాపాడారని తెలిపారు. 2006 సంవత్సరంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 టిడిపి 8 స్థానాలు గెలుచుకోని సమాంతరం కావడంతో చిన్నారెడ్డి తన అనుభవాన్ని రంగరించి ప్రభావతి ఎంపీపీ అయ్యే విధంగా కృషి చేసిన విషయాన్ని మరవకూడదని గుర్తు చేశారు. కార్యక్రమంలో బి కృష్ణ, కోట్ల రవి, చీర్ల జనార్ధన్, సమద్, జానకి రాములు, నారాయణ, జయమ్మ, జిల్లెల ప్రవీణ్ రెడ్డి ఆవుల చంద్రశేఖర్ నాగార్జున చిన్నారెడ్డి వెంకట్రావు రాజశేఖర్రెడ్డి నాగరాజు గట్టు దయాకర్ నాగన్న గౌడ్, బుచ్చిరెడ్డి గట్టు రమేష్ ధర్మారెడ్డి అబ్దుల్లా విజయ్ ఇర్ఫాన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువులో తగ్గిన నీరు.. ఆందోళనలో రైతన్నలు

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి పెద్ద చెరువులో ఎండల ధాటికి సాగునీరు అడుగంటిపోతోంది. పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ ద్వారా బుద్ధారం రిజర్వాయర్ నుండి పామిరెడ్డిపల్లి, దొడగుంటపల్లి చెరువులు నిండిన తర్వాత పెద్దమందడి చెరువుకు సాగునీరు వచ్చేది. చెరువులో నీరు సమృద్ధిగా ఉండడంతో రైతులు చెరువు కింద వరి పంటలు విస్తృతంగా వేశారు. ఎండాకాలం ప్రారంభ దశలోనే చెరువులో నీరు తగ్గిపోవడంతో వరి సాగు చేసిన రైతులు తమ పంటలు పొట్ట దశలో ఉండగానే ఎండిపోయే ఆస్కారం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుద్ధారం రిజర్వాయర్ నుంచి వచ్చే సాగునీటిని సోలిపురం రైతులు దొంగతనంగా తరలించుకుంటూ పోవడంతో తమ చెరువుకు నీరు రాక పండలు ఎండిపోతున్నాయని సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి నీటిని దొంగిలించే రైతులపై చర్యలు తీసుకొని ఆమెకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ముఖ్యఅతిథిగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లా భారతి

ఫోకస్ న్యూస్ (సదాశివపేట్) ఫిబ్రవరి 25



జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సదాశివపేటలో %GENIANS KNOWLEDGE HUB @ 2K%25 కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్.%+%. బంగ్లా భారతి , గౌరవ అతిథులుగా తూర్పు నిర్మల జగ్గారెడ్డి మరియు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శకుంతల విచ్చేసినారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన %+జుచీ×ూచీూ ఖచీూబొ-జుణ+జు ఖుదీ ఏ 2ఖ%25 ప్రదర్శనలను వీక్షించి సంతోషాన్ని వ్యక్తపరిచి ప్రథమ మరియు ద్వితీయ ప్రాజెక్టులను ఎంపిక చేసినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో మంచి సైంటిస్టులుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరవలసిందిగా సూచించారు విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్ ,కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు నీలకంఠం మరియు అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత రెడ్డి ,స్కూల్ టీచర్లు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# డిజిటల్ అరెస్టులు మోసపూరితం

**-జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రజిని.**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:




ఎవరైనా అపరిచితులు వీడియో కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని చెబితే భయభ్రాంతులకు గురి కావద్దని అసలు డిజిటల్ అరెస్టులు ఉండవని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి. రజని అన్నారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని వెల్టూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే మహిళల వెల్ఫేర్ స్కూల్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో , విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు. పిల్లలు మొబైల్ లో వీడియో గేమ్స్ ఆడుతూ గుర్తుతెలియని లింక్స్ ను క్లిక్ చేయరాదని అలా చేయడం వల్ల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుంటారని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని అన్నారు.

# మరకత శివాలయానికి వెండిధార పాత్ర వితరణ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:





వనపర్తి అయ్యప్ప ఆలయ సమీపంలోని మరకత శివలింగానికి మూడున్నర కిలోల వెండిధార పాత్రను వితరణ చేశారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నగేష్, వెంకన్నల విజ్ఞప్తి మేరకు వనపర్తి పట్టణానికి చెందిన దివంగత ప్రముఖ వ్యాపారి మారం యాదగిరి శెట్టి జ్ఞాపకార్థం తన కుమారుడు మారం విజయ్ ప్రశాంతి దంపతులు మూడున్నర లక్షల విలువగల వెండి పాత్ర మంగళవారం వారికి అందజేశారు. ఈ సందర్భంగా మరకత లింగేశ్వర స్వామి అనుగ్రహంతో మారం విజయ్ కుటుంబ సభ్యులు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. కార్యక్రమంలో కమతం చెన్నయ్య, ఆర్.బి రవి సాగర్, వృద్ధాశ్రమ నిర్వాహకులు రాము, అర్చకులు సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విజిలెన్స్ తనిఖీలు

ఫోకస్ న్యూస్ (సంగారెడ్డి ) ఫిబ్రవరి 25

సంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఇస్నాపూర్, అందోల్, మహాత్మ జ్యోతిబాపూలే సదాశివపేట పాఠశాలలో హైదరాబాద్ సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు భాగంగా డి.ఎస్.పి వెంకటేశం, సిఐ పండరి,అధికారులు సాంబశివ, ప్రభాకర్ బృందం పాఠశాలను పరిశీలించారు. విజిలెన్స్ డిఎస్పి విద్యార్థులతో మాట్లాడి ఆహార పట్టిక అమలుపై ఆరా తీశారు. పౌష్టికాహారం విషయంలో కానీ, ఇతర ఏ సమాచారం కోసం వచ్చిన వారికి జవాబుదారీతనంగా వ్యవహరించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు



తీసుకుంటామని పాఠశాలల సిబ్బందికిహెచ్చరించారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (144) సెక్షన్ అమలు**

**జిల్లాలో పది వార్షిక పరీక్షలకు (41) సెంటర్లలో మొత్తం (6238) మంది విద్యార్థులు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ(నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 25

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (41) సెంటర్లలో మొత్తం (6238) మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున (41) సిట్టింగ్ స్క్వాడ్ లు, (41) చీఫ్ సూపరింటెండెంట్ లు, (41) డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అదే విధంగా విద్యార్థులు సందేహాల నివృత్తికి 9000293231, 9989544981 కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## సెయింట్ మేరీస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

ఫోకస్ న్యూస్ ( సదాశివపేట ) ఫిబ్రవరి 25

ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యను నేర్పిన గురువులను ఎప్పుడూ మరిచిపోమని వారికి ఎంతో రుణపడి ఉన్నామని విద్యార్థులు అన్నారు. వారి అడుగుజాడల్లో నడిచి పాఠశాలకు మంచి పేరు తెస్తామని తెలిపారు. ఇన్నాళ్లు చదివిన పాఠశాలను విడిచి వెళుతున్నందుకు బాధపడుతున్నామని అన్నారు. ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులు పాఠాలతోపాటు అనేక నైతిక విలువలు బోధించారని తెలిపారు. తమలాంటి పాఠశాల నందనవనము లాంటి పాఠశాల విద్యను నేర్చుకున్నందుకు తమకు గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రాబర్ట్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జోసెఫ్ అంతోని ఫాదర్ పాల్గొన్నారు.

## ప్రైవేటు కాలేజీ లెక్చరర్ల కు కలిసిన TGIIC ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

ఫోకస్ న్యూస్ ( సదాశివపేట ) ఫిబ్రవరి 25






ఈ రోజు పట్టబద్రుల ఎమ్ ఎల్ సి ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో సదాశివపేట పట్టణంలో ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్లకు కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సీరియల్ no 2 కి మొదటి ప్రాధాన్యత ఓట్ వేసి గెలిపించాలని కోరిన TGIIC చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

సదాశివపేటలోని ప్రగతి, ఉజ్వల, భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజుకు మరియు కళాశాలలోని లెక్చర్లకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్,సదాశివపేట మండల పార్టీ అదేక్షులు సిద్దన్న,పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మరియు కాంగ్రెస్ నాయకులు పిల్లోడి విశ్వనాథం, పట్నం సుభాష్,గుండు రవి,శరత్ తదితరులు పాల్గొన్నారు..



## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా శ్రీమతి గోదావరి అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ ( సంగారెడ్డి) ఫిబ్రవరి 25

ఈరోజు సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి శాంతినగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, గీత స్కూల్, మంజీరా స్కూల్, శ్రీ సాయి శివ స్కూల్ , శాంతినికేతన్ స్కూల్ , కృష్ణవేణి టాలెంట్ స్కూల్, భాష్యం బ్లూమ్స్ స్కూల్ టీచర్స్ గ్రాడ్యుయేట్స్ ఓటర్స్ ను కలిసి ఫిబ్రవరి 27వ తారీకు జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ లో మొదటి ప్రాధాన్యత ఓటు అంజిరెడ్డి చిన్న మైల్ కి వేసి ఆశీర్వదించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా. జగన్ రెడ్డి. ప్రసాద్ యాదవ్. శివ కుమార్ యాదవ్. విష్ణు. వికాస్. అనిల్. రామచందర్. తదితరులు పాల్గొన్నారు

## నల్లమల్లలోతట్టు ప్రాంతంలో ఉన్న బౌరమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిటిడిఓ ఫిరంగి





**- నేటి నుంచి కన్నుల పండుగ భ్రమరాంబిక బౌరాపురం ఉత్సవాలు....**

**- ఉత్సవాలను తిలకించేందుకు ఆంధ్ర.. తెలంగాణ రాష్ట్రాల నుండి భారీగా చెంచులు రాక**

అచ్చంపేట నియోజకవర్గం నేటిఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఫిబ్రవరి 25

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల్ల అటవీ లోతట్టు ప్రాంతంలో వెలిసినటువంటి బౌరమ్మ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి నిర్వహించే చెంచుల జాతర సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగినది. అదేవిధంగా ఈ చెంచుల జాతరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నది. ఈ ఏర్పాట్లు జాతరకు వచ్చే చెంచుల కోసం ప్రభుత్వము టీజీఎస్ఆర్టిసి బస్సులను ఉచితంగా ఏర్పాటు చేయడంతోపాటు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తుల కోసం భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అదేవిధంగా మంగళవారం చెంచుల సాంప్రదాయాల నృత్యాలు మరియు జానపద గీతాలు తో జాగారం చేయడం జరుగుతుంది. అదేవిధంగా బుధవారము మహాశివరాత్రి రోజు సందర్భంగా స్వామి వారి కళ్యాణము ఉంటుంది ఈ కళ్యాణోత్సవంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ వన్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మూడవత్ రాములు నాగర్ కర్నూలు జిల్లా ఏసీఎంఓ తిరుపతయ్య,హెచ్ఎం లింగస్వామి, ఆంజనేయులు బయన్న మల్లేష్ లక్ష్మణ్ డైలీవెజ్ వర్కర్స్ పాల్గొన్నారు.